జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శనివారం ,జనవరి 17,2026

## పమిడి ముక్కల గ్రామం పామూరు నియోజకవర్గం కృష్ణా జిల్లాలో జరిగిన ఎడ్ల బండ లాగుడు పందాలు







**జనసముద్రంన్యూస్, జనవరి 16;**
సంక్రాంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఎద్దుల బండ్ల లాగుడు పందాల్లో వీరంకి వెంకట గురుమూర్తి (గౌడ్ కార్పొరేషన్ ఏపీ ఒకృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు), మల్లె ఈశ్వరరావు (వడ్డెర వడ్డెర కార్పొరేషన్ ఎపి),పేరేపి ఈశ్వర్ (కుమ్మరి,శాలివాహన కార్పొరేషన్ ఏపీ),కొమెర దుర్గారావు (వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ & మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు) పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన బీసీ సంక్షేమ శాఖా మాత్యులు, "బీసీల సంక్షేమ సారధి" ఎస్. సవితమ్మ జన్మదిన వేడుకలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 16;**
కృష్ణాజిల్లా ఏలూరు ముఖద్వారం నందు గల ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమం నందు దివ్యాంగుల బిడ్డల సమక్షంలో ఘనంగా మంత్రి సవితమ్మ జన్మదిన వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా దివ్యాంగులకు నూతన వస్త్రాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా రాష్ట్ర మంత్రి వర్యులు సవితమ్మ కు వీరంకి వెంకట గురుమూర్తి(గౌడ్ కార్పొరేషన్ ఏపీ ఐ కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు),మల్లె ఈశ్వరరావు (వడ్డెర వడ్డెర కార్పొరేషన్ ఏపి), పేరేపి ఈశ్వర్ కుమ్మరి, (శాలివాహన కార్పొరేషన్ ఏపీ), కొమెర దుర్గారావు (వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ & మాచర్ల టిడిపి అధ్యక్షుడు) ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం యొక్క యాజమాన్యం, మాధవి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మకు భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇచ్చి ఇంకా ఉన్నతమైన పదవులను అహరోధించాలని, వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరింత ప్రజా సంక్షేమం కొరకు శ్రమించాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నానని గురుమూర్తి తెలిపారు.

## శ్రీ వారి నిత్యాన్నదానానికి విరాళం.



దాతలకు బాండ్లను అందజేస్తున్న ఆలయ అధికారులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 16 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు శుక్రవారం 2,00,000/- రూపాయలు విరాళంగా అందజేశారు .
అందులో భాగంగా హైదరాబాదుకు చెందిన ఎం .లక్ష్మీ ప్రసన్న కుమారి రూ. 1,00,000/- మరొక దంపతులు తాడేపల్లిగూడెం చెందిన పసుమర్తి తన వెంకట సూర్య నారాయణ దంపతులు రూపాయలు రూ. 1,00,000/- ఆలయ కార్యాలయం లో జమ చేశారు . దాతలకు దేవస్థానం సూపర్నెంట్ కే .వి .దుర్గా ప్రసాద్ , ఆలయ అధికారి ఆర్. హనుమంతచార్యులు విరాళం బాండ్లను అందజేసి దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 16;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీలో నివాసం ఉంటున్న దేగల కుమార్ అనే వ్యక్తి చనిపోయారని తెలిసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కట్టమూరి సతీష్ ఆర్థిక సహకారంతో పదివేల రూపాయలు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కంభంపాటి చంటి, కొండ, లీల ప్రసాద్, పులుసు రఘునాథరెడ్డి, కాయితి భాస్కర్ రెడ్డి, భూసాని వేణు, గాజుల గణేష్, నార్ల రాముడు పాల్గొన్నారు.



## నేడు వెల్దుర్తిలో జరగనున్న సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మండలం, జనవరి 16;**
మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా నేడు అనగా శనివారం ఉదయం 10 గంటలకు వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులు పంపిణీ కార్యక్రమం జరుగును. కావున లబ్ధిదారులు ఉదయం 9 గంటల కల్లా వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండగలరని శాసనసభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## రేవళ్లుగ్రామం లో సంక్రాంతి వేడుకలు ముఖ్యతిదిగా విచ్చేసిన మాజీ జి. సీసీ చైర్మన్ ఎమ్. వి. వి. ఎస్. ప్రసాద్



**జనసముద్రం న్యూస్,జనవరి తేది 16**
పాడేరు,అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రేవళ్ళ గ్రామం లో సర్పంచ్ వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను నిర్వహించటం జరిగింది. కార్యక్రము నకు ముఖ్య అతిథిలుగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జి సి సి మాజీ చైర్మన్ శ్రీ యం వి వి ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి హాజరై వృద్ధులు లకు చీరలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు అప్పలరాజు, స్వామి, అప్పారావు, రమణ మరియు కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండలం,చిట్టెంపాడులో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.జనవరి తేది 16**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలంలో సంక్రాంతి పండుగ సంబరాలు మిన్నంటాన్నాయి.మండలంలో చిట్టెంపాడు గ్రామంలో సాంప్రదాయిక ఉత్సాహంతో ప్రజలు పండుగను జరుపుకున్నారు.గిరిజనుల సంప్రదాయం ప్రకారం తరతరాలుగా కొనసాగుతున్న తొడ పెద్దు(నంది) ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.పాడి వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న స్థానిక గిరిజన ప్రజలు భక్తి,శ్రద్ధలతో ఈ సంబరాల్లో పాల్గొన్నారు.తొడ పెద్దును ఊరేగిస్తూ తమ భక్తిని చాటుకున్నారు.
ఈ సంప్రదాయం గ్రామీణ సంస్కృతి,వ్యవసాయ జీవనశైలిని ప్రతిబింబిస్తుందని స్థానికులు వారా కన్నబాబు,గ్రామ పెద్ద జుర్రా గౌరసు తెలిపారు.పండుగ సందర్భంగా గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,భోగి మంటలు,ముగ్గుల పోటీలు,తాడాట వంటి ఆటలను స్త్రీలకోసం నిర్వర్తించారు.అలాగే మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా సంక్రాంతి ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి.ప్రజలు ఒకరినొకరు కలుసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు.ఈ ఉత్సవాలలో వారా నూకరాజు(పండు)జుర్రా రమణ, గుడాలి బాలరాజు,నాగేంద్ర, రారాజు, శ్రీను, మహేష్, రాజు, ప్రశాంత్,వాసు,భరత్ మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు నంది ఊరేగింపులో పాల్గొన్నారు.

## పోలి సుబ్బారెడ్డికి టిడిపిలో ఉజ్వల భవిష్యత్తు... రాష్ట్ర మాజీ డైరెక్టర్.. కొమరా వెంకట నరసయ్య.

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 16:**
రాజంపేట నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకుడు పోలి సుబ్బారెడ్డి కి రాబోయే రోజుల్లో టిడిపిలో ఉజ్వల భవిష్యత్తు రానున్నదని రాష్ట్ర మాజీ డైరెక్టర్ నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకుడు కొమరా వెంకట నరసయ్య అన్నారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోలీ సుబ్బారెడ్డి తమ స్వగ్రామమైన పోలీ లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది మహిళలకు పురుషులకు చీరలు, పంచలు పండుగ సందర్భంగా పంపిణీ చేయడం హర్షనీయం అని అన్నారు. ప్రతి ఏడాది పేదలకు ఏదో ఒక కార్యక్రమం చేపట్టడం ద్వారా పోలీ సుబ్బారెడ్డి బ్రదర్స్ ఈ ప్రాంతంలోని బడుగు బలహీన వర్గాల వారినీ పేదలను ఆదుకోవడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. ప్రస్తుతం సిద్ధ వటం మండలంలోని భాకరాపేటలో పెద్ద ఎత్తున జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కు లక్ష 16 వేల రూపాయల ప్రథమ బహుతిని కూడా ఆయన అందించడం హర్షనియమన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో సుమారు 1000 మంది పేదలకు



వస్త్రాలు అందించడం పోలి సుబ్బారెడ్డి ధరాతృత్వానికి ఒక ఉదాహరణ మాత్రమే.. అని ఆయన పేర్కొన్నారు. పోలీ సుబ్బారెడ్డి చేస్తున్న సేవలను పార్టీ నిశ్చితంగా పరిశీలిస్తుందని రాబోయే రోజులలో రాజంపేట నియోజవర్గంలో ఆయనకు ఒక మంచి స్థానం లభించడం ఖాయమని వెంకట నరసయ్య అన్నారు.
ఇదే కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేన కన్వీనర్ ఎల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ తన మిత్రుడు పోలి సుబ్బారెడ్డి చేస్తున్న దాతృత కార్యక్రమాలు ఇతరులకు



మార్గదర్శకంగా నిలుస్తాయని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శివరామరాజు, గుల్జార్ భాష దెందులూరు మండల ఎంపిటిసి చుక్క యానాదయ్య, సిద్ధవటం మండల టిడిపి మాజీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి ,భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస నాయుడు, కృష్ణారెడ్డి అడ్వకేట్ ప్రతాపరెడ్డి, యువ నాయకుడు పోలి లిఖిత్ రెడ్డి, అత్తిరాల శివ, అలాగే రాజంపేట నందలూరు సిద్ధవటం ఒంటిమిట్ట మండలాల నుంచి పలువురు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## మద్దిరెవుల నెహ్రూనగర్ నందు ఘనంగా కనుమ పండగ

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 16**
లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు ఘనంగా కనుమ పండుగను ఊరి ప్రజలు జరుపుకున్నారు
పంటలు చేతికి అందడంలో తమకు సహాయపడిన పశుపక్షాదులను పూజించారు సంవత్సరంలో మిగిలిన రోజులన్నీ తమతో పాటు కష్టపడి పని చేసిన ఆవులను , ఎద్దులను పూజించి ప్రేమగా చూసుకునే రోజు ఇదే. పక్షులు కూడా రైతన్ననేస్తాలే. అందుకే వాటి కోసమే అన్నట్లు ఇంటి గుమ్మానికి ధాన్యపు కంకులు వ్రేలాడ తీశారు
ఈ కనుమ పండుగకు ఉదయాన్నే కాటమరాయుడు కి కోళ్లు పొట్టేళ్లు మేకపోతులు బలి ఇచ్చి మాంసాన్ని ఇంటికి తెచ్చుకున్నారు ఆడవారు వేకుజామునే లేచి స్నానం ఆచరించి ఇంటి ముందర



కల్లాపు చల్లి ముగ్గులు వేసే గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి ఇంటి వద్ద దేవునికి పూజ చేసుకొని అలసంద పిండి వడలు చేసి
కుటుంబ సభ్యులందరితో కలిసి భుజిస్తూ కనుమ పండగ చేసుకున్నారు పెళ్ళికాని బ్రహ్మాచారి ఘంటా మారుతి మాధుర్ రాయల్ కాటమరాయుడికి భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి సాయంకాలం చిట్లకుప్ప కు అగ్గిపెట్టినప్పుడు మారుతికి వీపు పైన



కాలుతున్నటువంటి ప్రసాదాన్ని విసిరారు వీపు పైన పడ్డటువంటి ప్రసాదాన్ని తీసుకొని తింటూ చిట్ల కుప్ప చుట్టూ తిరిగి ఒక్కపొద్దు తీర్చుకుని నాడు ఊరి ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కాటమరాయుడికి నైవేద్యం సమర్పించి పూలు పళ్ళు టెంకాయను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఊరి ప్రజలతో పాటు చుట్టుపక్కల వాళ్ళు కూడా పాల్గొనడం జరిగినది



## జన్మదిన వేడుకలకు సంబరాలు వద్దు రక్తదానం ముద్దు - మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి. రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు.

**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 16**
తెలుగుదేశంపార్టీవ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా అలాగే రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని 18-01-2026న రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు విజ్ఞప్తి చేస్తూ- జన్మదిన సంబరాల పేరుతో శాలువలు, బొకేలు, కేకులు, పూలహారాలు తీసుకురావద్దని, వాటికి బదులుగా ఆసక్తి ఉన్నవారు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే మహత్తర కార్యంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.
రక్తదానం నిజమైన సేవా కార్యక్రమమని, ఇది ఒక్కరోజు సంబరంగా కాక సమాజానికి శాశ్వత ప్రయోజనం చేకూర్చే చర్యగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.
యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా అవసరంలో ఉన్న రోగులకు ప్రాణదానం చేయవచ్చన్నారు.పార్టీ వ్యవస్థాపకుడి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలే నిజమైన నివాళులని స్పష్టం చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి విచ్చేసే ప్రతి ఒక్కరూ బాధ్యతతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## యువత, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి. క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానంలో శ్రీకాంత్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం న్యూస్ జనవరి 16**
రామాపురం మండలం హసనాపురం గ్రామం, కొండావాండ్లపల్లెలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.
ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను వైఎస్ఆర్ సీపీ నాయకులు రాజారెడ్డి, అమరనాథ్ రెడ్డి,హరినాధ రెడ్డి,



చలమారెడ్డి, కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి, కొవ్వూరి దివ్య కుమార్ రెడ్డి, నెరసుపల్లె సోమశేఖర్ రెడ్డి,బాడేపల్లె వెంకట జీవన్ రెడ్డి తదితర నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.
టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా రూ.25,116 నగదు, రెండవ బహుమతిగా



రూ.10,116 నగదును శ్రీకాంత్ రెడ్డి స్వహస్తాలతో అందజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీకాంత్ రెడ్డి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులును ఉత్సాహ పరిచారు.

## నాకు 5000 వచ్చాయి అంటూ వచ్చే మెసేజ్లు నమ్మవద్దు రాయచోటి సీఐ చలపతి



**రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 16**
"నాకు రూ.5 వేలు వచ్చాయి" అంటూ వచ్చే మెసేజ్‌లను నమ్మవద్దని రాయచోటి అర్బన్ సీఐ చలపతి ప్రజలను హెచ్చరించారు. ఇటీవల వాట్సాప్ గ్రూపులలో "నాకు రూ.5 వేలు వచ్చాయి, నేనూ నకిలీ అనుకున్నాను, మీరూ ప్రయత్నించి చూడండి" అంటూ లింకులు పంపిస్తూ పది మందికి ఫార్వర్డ్ చేయమని చెప్పే సందేశాలు చక్కర్లు కొడుతున్నాయని తెలిపారు. ఇలాంటి లింకులు సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడేందుకు ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సీఐ చలపతి కోరారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 16;**

ఇటీవల మృతి చెందిన పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు అడిగొప్పల శ్రీను కుటుంబానికి మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. మట్టి ఖర్చుల నిమిత్తం శ్రీను కుమారుడు విజయ్‌కుమార్ కు రూ.7,000 ను యూనియన్ నాయకులు అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ..

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గాజుల చెన్నయ్య, గౌరవ అధ్యక్షులు చల్ల నాగేశ్వరరావు, అప్పారావు, గౌరవ సలహాదారులు వెంకటస్వామి, బత్తెన శ్రీను, సెక్రటరీ మౌలాలి, వైస్ ప్రెసిడెంట్ బత్తుల కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు ఉప్పుతోళ్ళ అంజి, చిన్న దుర్గారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగడాల సుధాకర్, చల్లా శ్రీను, ట్రెజరర్ ఉప్పుతోళ్ల పుల్లారావు, జానీ భాష మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో ఘనంగా జరిగిన సంక్రాంతి వాలీబాల్ పోటీలు




**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, జనవరి 16;**

పల్నాడు జిల్లా మాచర్ల(రూరల్), మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామ యువకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా కార్యక్రమానికి టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు డీసీ--4 చైర్మన్ పంగులూరి అంజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.


ఈ సందర్భంగా పంగులూరి అంజయ్య మాట్లాడుతూ..

గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. తుది పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు పంగులూరి అంజయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో మాచర్ల యార్డ్ చైర్మన్ రాజబోయిన మధు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా కనుమ ఉత్సవం







**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 16 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కనుమ ఉత్సవం శుక్రవారం కనుల పండువగా జరిగింది.

ఆలయంలో ఉభయదేవేరులతో శ్రీవారిని రాజాధిరాజ వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేశారు. ఆలయ ప్రధాన రాజగోపురం మీదుగా కోలాట భజనలు,కేరళ డప్పులు, చిత్ర విచిత్ర వేషధారణలతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ క్షేత్రపురవీధులకు పయనమయ్యారు . తిరువీధుల్లో దర్శనమిచ్చిన శ్రీవారు దొరసానిపాడు గ్రామానికి అంగరంగ వైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

.అనంతరం కనుమ మండపంలో ప్రత్యేక వేదికపై స్వామి వారుని, అమ్మవార్లను ఉంచి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు .

అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈ ఉత్సవం ఆద్యంతం భక్తులను పరవశింపజేసింది.

# శంకర్‌పల్లి మండలం ఆలంఖాన్ గూడ గ్రామంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు



**శంకర్ పల్లి (జనసముద్రం న్యూస్,జనవరి16)**

శంకర్‌పల్లి మండలం ఆలంఖాన్ గూడ గ్రామంలో యువత ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామ యువకులు ఐక్యతతో ముందుకు వచ్చి సంప్రదాయ పండుగకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.వేడుకల్లో భాగంగా రంగవల్లులు, భోగి మంటలు నిర్వహించారు.

యువత పెద్దలను గౌరవిస్తూ, చిన్నారులను ఆనందపరిచేలా కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు అందంగా ముగ్గులు వేసి పండుగ శోభను పెంచారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ యువత ఈ విధంగా సంప్రదాయాలను కాపాడుతూ పండుగలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో సోదరభావం, ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యువతను ప్రోత్సహించారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 16 ద్వారకాతిరుమల.**

ద్వారకతిరుమల మండలం దొరసానిపాడు గ్రామంలో సంక్రాంతి ని పురస్కరించుకుని గురువారం ఉదయం ఘనంగా ముగ్గులపోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలలో ప్రథమ స్థానం పొందిన వారికి 5000 రూపాయల నగదు బహుమతిని మాజీ జెడ్పిటిసి బుసనబోయిన సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అయిన విజయలక్ష్మి వంశీ పావని నగదు బహుమతిని అందించారు.

నీలపాల రత్తమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 10000 /- రూపాయల విలువ గల బహుమతులు అందించారు. విజేతలకు మెడల్స్ ను పాకనాటి భరత్ కుమార్ స్పాన్సర్ చేశారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ద్వారాకతిరుమల గ్రంథాలయ అధికారి యన్. సి హెచ్. రామకృష్ణ,యన్. నాగేంద్రప్రసాద్, యన్. రమేష్,యన్ రామకృష్ణ,చవల బాలాజీ, మరియు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మకర సంక్రాంతి పండుగ వేడుకలు. పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.





**దొనకొండ జనవరి 16 జనసముద్రం :**

దొనకొండ అడ్డరోడ్డు లో వేంచేసి ఉన్న విజయ ఆంజనేయ స్వామి దేవాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం సాయంత్రం మూడు గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలకు అన్ని గ్రామాల నుండి 160 మంది మహిళా లు పాల్గొన్నారు.


ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ నుండి యాంకర్ జ్యోతి పాల్గొని వచ్చిన మహిళను ప్రశ్నలు జవాబులు తో ఆనంద పరిచారు.

160మందిలోఆరుగురికి బహుమతులు అందించడం జరిగినది. మొదటి బహుమతి కు రవడి కుమారి, నరసింహనాయుని పాలెం వారు గెలుపొందారు వీరికి శృంగవరపు నాగ సుబ్బారెడ్డి బీరువాను అందజేశారు. రెండవ బహుమతి పి హిమబిందు. దొనకొండ వారు కైవసం చేసుకున్నారు వీరికి బహుమతి అన్నారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అందించారు. మూడవ విన్నర్ డి వసుంధర నరసింహనాయుని పాలెం కైవసం చేసుకున్నారు. వీరికి బహుమతి అర వాళ్ళ పాడు గ్రామానికి చెందిన హనుమంతు అందించారు. నాలుగో బహుమతి మూడవ మంచు మౌనిక దొనకొండ కైవసం చేసుకున్నారు. నిమ్మకాయ సుబ్బారెడ్డి బహుమతి అందించారు ఐదవ విన్నర్ కొండబోయిన విజయలక్ష్మి దొ నకొండ గోలమారి మంగిరెడ్డి బహుమతి అందించారు. ఆరో విన్నర్ కొత్తం నాగలక్ష్మి రామిరెడ్డిపల్లి కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమని వచ్చిన మహిళలందరికీ భక్తుల సహారంతోటి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్టీల్ బిందెలు చీరలు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి భక్తులకి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినది. అన్ని గ్రామాల్లో నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# అంబారపు యల్లయ్య జ్ఞాపకార్థం ప్రత్యేక అన్నదానం

- మనవడు అంబారపు. రెడ్డి చైతన్య
- కోడలు అంబారపు. వాణి అంగన్వాడి టీచర్
- కుమారుడు అంబారపు. శ్రీనివాసులు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ బొమ్మవరం గ్రామపంచాయతీ
- కుమార్తెలు జయమ్మ, నారాయణమ్మ , రమా



**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 16**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు రెవెన్యూ గ్రామపంచాయతీ అప్ప గుంటపల్లి వాస్తవ్యులు చిన్న ఓరంపాడు కమ్మ పల్లె నివాసులు ,కీర్తిశేషులు గౌరవనీయులు అంబారపు. యల్లయ్య జ్ఞాపకార్థం వారి మనవడు వారి ముద్దుల మనవడు అంబారపు .రెడ్డి చైతన్య, కోడలు అంబారపు వాణి, అంగన్వాడీ టీచర్ కుమారుడు .అంబారపు. శ్రీనివాసులు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్/ బొమ్మ వరం గ్రామం గ్రామపంచాయతీ మరియు మాజీ ఎం.పి.టీ.సీ, చిన్న ఓరంపాడు, కుమార్తెలు జయమ్మ, నారాయణమ్మ, రమా, సకుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు16.01.2026 న సౌమ్యుడు ప్రత్యేక గుర్తింపు ఉన్న పెద్ద ఓరంపాడు రంపాడు రెవిన్యూ గ్రామపంచాయతీ అప్ప గుంటపల్లి వాస్తవ్యులు చిన్న ఓరంపాడు కమ్మపల్లె నివాసులు కీర్తిశేషులు అంబారపు యల్లయ్య జ్ఞాపకార్థం వారి మనవడు అంబారపు రెడ్డి చైతన్య, కోడలు అంబారపు వాణి, కుమారుడు అంబారపు శ్రీనివాసులు, మరియు కుమార్తెలు చిన్న ఊరంపాడు కమ్మ పల్లె నివాసులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి అందులో దివ్యాంగులకు వృద్ధులకు బాల బాలికలకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం కీర్తిశేషులు అంబారపు యల్లయ్య కుటుంబ సభ్యులు వారి చేతుల మీదుగా అందరికీ ప్రత్యేక భోజనాలను వడ్డించి అందరి ఆకలి తీర్చారు మధ్యాహ్నం 12.30 గంటల నుండి ప్రారంభించి సాయంత్రం 8 గంటల వరకు కొనసాగింది జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి, వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య, వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బిబి చాన్, డైరెక్టర్ లోకేష్ బాబు మొదలగువారు ప్రత్యేకంగా పాల్గొన్నారు

ఇలాగే పెద్దల జ్ఞాపకార్థం ప్రత్యేక అన్నదానం జరిపించవలసిన వారు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెనని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా తెలిపారు

**9703105755,9030068619,7382868619, 8501005384,7893603901,9440883354.**

# కోడిపందాలు నిర్వహించితే కఠిన చర్యలు తప్పవు



- అసాంఘిక శక్తులును ఆటకట్టిస్తా.
- ఎస్సై జి, మహేష్.

**కుందుర్పి జనవరి 16, జనసముద్రం న్యూస్:**

- మండలంలో ఏ గ్రామంలో నైనా సంక్రాంతి పర్వదినం మాటన పేకాట, మటక కోడిపందాలు, బొమ్మ బొరుసు, అక్రమ మద్యం నాటు సారా, అమ్మిన జూదాలకు పాల్పడిన, అలాంటి వారిని ఎవరైనా ఉపేక్షించేది లేదని, వారిని ప్రోత్సహించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టుతామని స్థానిక పోలీస్ అధికారి జి, మహేష్ జూదరులకు సూచించారు. మంగళవారం

ఈ సందర్భంగా స్థానిక పోలీస్ కార్యాలయంలో ఎస్సై జి, మహేష్ విలేకరులతో మాట్లాడారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా ఎలాంటి జూదములకు పాల్పడవద్దని ప్రోత్సహించవద్దని మండల ప్రజలకు పోలీసు లు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఏ గ్రామంలో ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే తమకు పోలీసులకు చరవాణి నంబరు 9346010562 కు సమాచారం చేరవేయాలని అలా సమాచారం పోలీసులకు చేరవేసిన వారి గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండల కేంద్రమైన కుందుర్పి లోనే ప్రధాన రహదారి వద్ద రోడ్డుకు ఇరువైపులా వాహనాలును నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే అలాంటి వారిపైన మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం జరిమాన వేస్తామన్నారు. తద్వారా ఆర్టీవో, వారికి పంపడం జరుగుతుంది అని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాప్స్ లు ముందు నిలుపబడిన వాహనాలకు సదరు షాపు యాజమాన్యం వారే బాధ్యత వహించవలసి ఉంటుందని పేర్కొన్నారు.

# హోరా హోరీగా కొనసాగుతున్న ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా క్రికెట్ టోర్నమెంట్

**ముధోల్ జనవరి 16,జనసముద్రం న్యూస్: ప్రతినిధి ,**

ముధోల్ ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గత సంవత్సరం నుండి నిర్వహిస్తున్న ప్రింట్& ఎలక్ట్రానిక్ మీడియా క్రికెట్ టోర్నమెంట్ హోరా హోరీగా కొనసాగుతుంది జిల్లా లోని జెట్లే కాకుండా మహారాష్ట్ర నుండి కూడా జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నాయి ప్రతి మ్యాచ్ కూడా ఉత్కంఠ భరితంగా సాగుతున్నది,మరియు సంక్రాంతి పండుగ కావడంతో యువకులు గ్రామస్తులు కాకుండా చుట్టుప్రక్కల గ్రామస్తులు కూడా భారీ సంఖ్యలో మ్యాచ్లను వీక్షిస్తున్నారు ప్రతి మ్యాచ్ కూడా అందర్నీ ఉర్రూత



లుగిస్తున్నాయి , ప్రతి మ్యాచ్ లో కూడా హ్యాట్రిక్ వికెట్ తీస్తే ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుంది, మరియు ప్రతి సిక్స్ కు కొందరు తమవంతుగా ప్లేయర్ ఎంకరేజ్ చేసేందుకు ప్రైస్ మణి



అందిస్తున్నారు ప్రతి మ్యాచ్ ను కావాల్సిన ప్రతి దాన్ని ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా మేనేజ్మెంట్ దగ్గరుండి చూసుకుంటుంది.

# దావతే ఇస్లామి ఇజ్తిమ 2026 ను జయప్రదం చేయాలి :- డిండి ముస్లిం కమిటీ




**జనసముద్రం న్యూస్ జనవరి 16: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని కాద్రీయ మసీదులో అచ్చంపేట మదీనా కాఫీలు సాయిాద్ అత్తారి,బాబా అత్తారి సమక్షంలో డిండిముస్లిం మైనార్టీ కమిటీ వారు మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో ఈనెల 24,25 తేదీల్లో నిర్వహించు దావత్ ఏ ఇస్లామి ఇండియా ఇజితిమా 2026 వాల్ పోస్టర్ ను శుక్రవారం విడుదల చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిండి కమిటీ వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలను డిండి పట్టణ మరియు పరిసర గ్రామ ముస్లిం యువకులు,పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో డిండి ముస్లిం కమిటీ అధ్యక్షులు షేక్ ఉమర్,కార్యదర్శి ఎండి ఖయ్యూం,మాజీ అధ్యక్షుడు ఎంఏ కలీం,ఎండి రషీద్,ఎంఏ ఖాదర్,అబ్దుల్ రెహమాన్, ఖాద్రియ మజీద్ ఇమామ్ నజ్జురుల్ హక్,షేక్ నసీర్,ఎండీ ఉమర్, జహంగీర్,ఎండీచాంద్‌పాషా, ఎండికాజాపాషా,ఎండికరీం,మహమూద్‌ఖాన్,షేక్.అన్వర్ ,షేక్‌చాంద్‌పాషా,ఫిర్దోస్,జహీర్,ఆఫ్నాన్,హుసేని,తున్ను, సోహెల్,సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పూజారి సుందర సీతారామయ్య శర్మ పై దుండగులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

- దాడి చేసిన వారిని తీవ్రంగా శిక్షించాలని బ్రాహ్మణ సంఘాలు డిమాండ్.

**జనసముద్రం న్యూస్ జనవరి 16**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, తల్లరేవు మండలంలోని జగ్గిపేటలో జనవరి 13, 2026న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి సుందర సీతారామయ్య శర్మపై జరిగినదాడి తీవ్రంగా ఖండిస్తున్నట్లు. గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి రామాచార్యులు తెలియజేశారు. ఈమధ్య ఉభయ తెలుగు రాష్ట్రాలలో అర్చకులపై దాడులు జరుగుతున్నాయని, దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఆలయంపై ఆధారపడి జీవించే ఆ నిరుపేద పూజారిపై పదునైన ఆయుధాలతో దాడి చేసినట్లు తెలుస్తోందని, ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి.



పోలీసులు నిందితుడిని అరెస్టు చేసినప్పటికీ, దుండగు నిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటేనే పూజారులు ధైర్యంగా ఉంటారని. బ్రాహ్మణ సంఘ నేతలు తెలిపారు.